ఇంటి పన్ను బకాయిలపై 90 శాతం వడ్డీ మాఫీ

తొర్రూరు, మార్చి 27 : ప్రభుత్వ తాజా ఉత్తర్వుల ప్రకారం 2023-24కు సంబంధించిన ఇంటి పన్ను బకాయిలపై 90 శాతం వడ్డీ రాయితీ కల్పించిందని తొర్రూరు మున్సిపల్ కమిషనర్ పీ శాంతి కుమార్ తెలిపారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వేలంతో రూ.2.49లక్షల ఆదాయం

గూడూరు, మార్చి 27 : వివిధ కేసుల్లో పట్టుబడిన వాహనాల వేలం ద్వారా రూ.2.49లక్షల ఆదాయం వచ్చిందని గూడూరు ఎక్సైజ్ సీఐ భిక్షపతి తెలిపారు. గురువారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ఎక్సైజ్ కార్యాలయంలో వేలం వేసినట్లు పేర్కొన్నారు. ఇందులో గూడూరు, చెన్నారావుపేట, నెక్కొండ, కేసముద్రం, నర్సంపేట మండలాలకు చెందిన వారు పాల్గొన్నట్లు సీఐ వివరించారు.

నేడు స్టాఫ్‌నర్సు పోస్టుల మెరిట్ జాబితా

మహబూబాబాద్ రూరల్, మార్చి 27 : జిల్లా వైద్యారోగ్య శాఖ జాతీయ ఆరోగ్య మిషన్ పథకంలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిన నియమించే ఎంహెచ్ఎన్ స్టాఫ్‌నర్సు పోస్టుల మెరిట్ జాబితాను శుక్రవారం డీఎంహెచ్‌వో ఆఫీస్ నోటీస్ బోర్డుతో పాటు వెబ్‌సైట్‌లో విడుదల చేయనున్నట్లు డీఎంహెచ్‌వో మురళీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29 నుంచి ఏప్రిల్ 3 వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఏమైనా సందేహాలు ఉంటే కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

చిన్నగూడూరు ఎస్సైగా ప్రవీణ్ బాధ్యతల స్వీకరణ

చిన్నగూడూరు, మార్చి27 : చిన్నగూడూరు నూతన ఎస్సైగా పీ ప్రవీన్ గురువారం విధుల్లో చేరారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం నుంచి బదిలీపై ఆయన చిన్నగూడూరుకు వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై మహబూబాబాద్ ఎస్పీ ఆఫీస్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా విధుల్లో చేరిన ప్రవీన్‌కు స్థానిక సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీసీలు సోమన్న, రేఖ్యానాయక్, సందీప్, రాజశేఖర్, మౌనిక, వేణు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు

దంతాలపల్లి, మార్చి 27 : ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి జినుగు మరియన్న సూచించారు. గురువారం మండలంలోని దాట్లలో ఆయిల్ పామ్ పంటలను పరిశీలించారు. సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఏఈవో దీక్షిత్‌కుమార్, రైతులు పాల్గొన్నారు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

LOST OF DOCUMENTS

★I, **PITTA RAJU S/o VENKATAIAH,** H.No. 31-3-1212, Parimila Colony, Hanumakonda City & Dist-506370. T.G., Have Lost my Original Link Documents. While traveling from My Residency Parimila Colony to KUC 'X' Road, Hanumakonda. **1) Sale Deed No. 5075 of 2015, 2) GPA. Doc.No. 10134 of 2017, 3) Sale deed No. 25236 of 2018, SRO, Warangal (R.O).** If anybody found Please inform me. **Cell: 9849630305.**
NTW-6577

PLOT FOR SALE

★**వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి** దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

తొర్రూరు : అరెస్టయిన మాజీ సర్పంచులు

దంతాలపల్లిలో..

గూడూరు పోలీస్‌స్టేషన్‌లో..

గంగారంలో..

ఎక్కడికక్కడ ముందస్తు అరెస్టులు

అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో మాజీ సర్పంచ్‌లను అదుపులోకి తీసుకున్న పోలీసులు

మహబూబాబాద్‌రూరల్/ తొర్రూరు/ గూడూరు/ నర్సింహులపేట/ దంతాలపల్లి/ గంగారం/ కేసముద్రం, మార్చి 27 : పెండింగ్ బిల్లుల విడుదల చేయాలని హైదరాబాద్ అసెంబ్లీ ముట్టడికి మాజీ సర్పంచ్‌లు పిలుపునిచ్చిన నేపథ్యంలో వారిని జిల్లా వ్యాప్తంగా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. మహబూబాబాద్‌లో జిల్లా మాజీ సర్పంచ్‌ల పోరం వర్కింగ్ ప్రెసిడెంట్ బోడ లక్ష్మణ్ నాయక్, సందా వీరన్న, ఆంగోత్ కిషన్ నాయక్, సుమన్, వెంకన్న, భాస్కర్ తదితరులు అరెస్టయ్యారు. అలాగే, తొర్రూరులో అరెస్ట్ అయిన వారిలో వెంకటాపురం మాజీ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్, అమ్మపురం మాజీ సర్పంచ్ కడియం యాకయ్య, పెద్దమంగ్య తండా మాజీ సర్పంచ్ జాటోత్ రమేశ్, ఖానాపురం మాజీ సర్పంచ్ సోమయ్య తదితరులు ఉన్నారు. గూడూరులో నూనావత్ రమేశ్‌నాయక్, ముక్కా లక్ష్మణ్‌రావు, బాలునాయక్ అరెస్టయ్యారు. నర్సింహులపేటలో అర్ధరాత్రి మాజీ సర్పంచ్‌లు అజ్మీర హోలి, బొడపట్ల నర్సయ్య, జాటోత్ సురేశ్, మందుల యాకన్న, జాటోత్ సీతారాంలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గంగారంలో మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు ఈర్ప సూరయ్య, బాలకృష్ణ, సుగుణ, కాంతారావు, రమ, కేసముద్రంలో సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు జాటోత్ హరీశ్‌నాయక్, దార్ల రామ్మూర్తి, ఘనపారపు రమేశ్, గంధసిరి సోమన్న, ఎల్లబోయిన సారయ్య, నీలం యాకయ్య, హుస్సేన్ నాయక్‌ను అరెస్టు చేశారు.

కేసముద్రం : పోలీసు స్టేషన్‌లో అరెస్టయిన మాజీ సర్పంచ్‌లు

ఏఎల్ టీ వ్యవస్థాపక అధ్యక్షుడి వర్ధంతి

రాము వర్ధంతి సభలో పాల్గొన్న మంత్రి సీతక్క, కళాకారిణి విమలక్క

కొత్తగూడ, మార్చి 27 : ఏజెన్సీలోని మోకాళ్లపల్లి గ్రామానికి చెందిన ఏఎల్‌టీ(ఆదివాసీ లిబరేషన్ టైగర్) వ్యవస్థాపక అధ్యక్షుడు, మంత్రి ధనసరి అనసూయ సీతక్క భర్త కుంజ రాము 20వ వర్ధంతి సభను గురువారం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఆయన కుమారుడు సూర్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అరుణోదయ కళాకారిణి విమలక్క పాల్గొని విప్లవవీరులను స్మరిస్తూ గేయాలను ఆలపించారు. కార్యక్రమానికి హాజరైన మంత్రి సీతక్క గతాన్ని నెమరవేసుకుని, కంటతడి పెట్టారు. కుంజ రాము పాటలకు సంబంధించిన సీడీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్, నాయకులు గుప్పిడి వెంకటేశ్వర్లు, బూర్క యాదగిరి, సువర్ణపాక వెంకటరత్నం, పూనెం సందీప్, మలెల్ల సారయ్య, అల్లెం కృష్ణ, పెనక వెంకన్న పాల్గొన్నారు.

ఘర్షణ కేసులో 12 మందికి రిమాండ్

తొర్రూరు, మార్చి 27 : భూ వివాదంలో జరిగిన ఘర్షణలో పరస్పర దాడులు చేసుకున్న 12 మందిని రిమాండ్ చేసినట్లు ఎస్సై గొల్లమూడి ఉపేందర్ తెలిపారు. మండలంలోని అమ్మాపురం శివారు జీకేతండాలో గుగులోత్ బిచ్చ కుటుంబం ఎల్లమ్మ పండుగ చేసుకుంటున్న సమయంలో, అదే గ్రామానికి చెందిన గుగులోత్ రమేశ్ కుటుంబ సభ్యులు ఇంటిదారి వివాదాన్ని లేవనెత్తారు. మాటామాట పెరిగి అది పెద్ద గొడవకు దారి తీసింది. ఈ క్రమంలో ఇరు వర్గాలు పరస్పర దాడులు చేసుకున్నారు. గాయపడిన వారు చికిత్స కోసం తొర్రూరు చేరుకోగా, రాత్రి సమయంలో అన్నారం క్రాస్ రోడ్ వద్ద మళ్లీ ఎదురుపడి ఘర్షణకు దిగారు. అనంతరం ఇరు వర్గాలు పోలీసులను ఆశ్రయించాయి. ఈ ఘటనపై స్పందించిన పోలీసులు, ఫిర్యాదుల ఆధారంగా ఇరువర్గాలపై కేసులు నమోదు చేసి, గుగులోత్ రమేశ్, గుగులోత్ ప్రవీణ్, గుగులోత్ నవీన్, గుగులోత్ రోబో, గుగులోత్ భిక్ష్యా, గుగులోత్ భద్రమ్మ, గుగులోత్ సుమతి, గుగులోత్ అనిల్, బానోత్ వీరన్న, బానోత్ శాంతి, గుగులోత్ వెంకన్న, గుగులోత్ అఖిల్ తదితరులను రిమాండ్ చేసి మహబూబాబాద్ సబ్ జైలుకు తరలించారు.

నాటుసారా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్ రూరల్, మార్చి 27 : మండల పరిధిలోని నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు గురువారం దాడులు నిర్వహించారు. మండలంలోని భజన తండాలో 31 లీటర్ల నాటు సారా, 600 లీటర్ల బెల్లం పానకం, 60 కేజీల నల్లబెల్లం, 20 కేజీల పటిక పట్టుకుని స్వాధీనం చేసుకుని 8 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ చిరంజీవి తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు మౌనిక, కిరీటీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ మీటర్ ధ్వంసం చేసిన ఒకరిపై కేసు

మహబూబాబాద్ రూరల్, మార్చి 27 : వీధి దీపాలకు వచ్చే విద్యుత్ మీటర్‌ను ధ్వంసం చేసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. రూరల్ ఎస్సై దీపికారెడ్డి కథనం ప్రకారం.. మండల పరిదిలోని ముడుపుగల్ గ్రామానికి చెందిన పీ గిరిప్రసాద్ గ్రామంలో వీధి దీపాలు వెలిగే మీటర్‌ను ధ్వంసం చేశాడు. గ్రామ సెక్రటరీ వెంకటరమణ ఫిర్యాదు మేరకు గిరి ప్రసాద్‌పై కేసు నమోదు చేసినట్లు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పంచాయతీ కార్యదర్శిపై విచారణ

కొత్తగూడ, మార్చి 27 : ఓటాయి పంచాయతీ పరిధిలోని వైకుంఠధామం బోరు బావిని అద్దెకు ఇచ్చి, సొమ్మును పంచాయతీ కార్యదర్శి రవి కుమార్ జమచేయకపోవడంతో గురువారం కొత్తగూడ ఎంపీవో రామకృష్ణ విచారణ చేపట్టారు. బోరుబావి అద్దెకు ఇచ్చింది వాస్తవమేనని గ్రామ ప్రజలు తెలిపారు. వర్షకాలంలో పంటకు రూ.10వేలు, యాసంగిలో పంటకు రూ.10వేలు ఇచ్చినట్లు రైతులు తెలిపారు. ఇలా మూడేళ్లుగా ధనసరి పాపయ్య టీచర్, గట్టిరాములు, పున్నం కుమారస్వామి ఇచ్చారని, కానీ, ఆ డబ్బులకు లెక్కలేదని, అకౌంట్‌లో జమ కావడంలేదని పేర్కొన్నారు. పంచాయతీ తీర్మాణం లేకుండానే ఇష్టారాజ్యంగా వ్యవహరించి, బోరు అద్దెకు ఇచ్చిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

సైబర్ నేరగాళ్లు కాజేసిన డబ్బు రికవరీ

నర్సింహులపేట, మార్చి 27 : మండల కేంద్రంలో మినీ ఎస్‌బీఐ నిర్వాహకుడు గుగులోత్ రమేశ్ నుంచి సైబర్ నేరగాళ్లు కాజేసిన రూ.80 వేలను పోలీసులు గురువారం రికవరీ చేశారు. ఎస్సై మాలోత్ సురేశ్ మాట్లాడుతూ మూడు నెలల క్రితం గుర్తుతెలియని వ్యక్తి ఏఎస్సైని అని చెప్పి రమేశ్‌తో రూ.80 వేలు ఫోన్‌పే చేయించుకున్నాడు. అనంతరం మోసపోయానని తెలుసుకున్న రమేశ్ వెంటనే సైబర్ క్రైమ్ 1930కు ఫిర్యాదు చేశాడు. దర్యాప్తు ప్రారంభించి పోలీసులు సాంకేతిక ఆధారాల ద్వారా డబ్బు ఏ ఖాతాలకు మళ్లించారో గుర్తించి, వాటిని ఫ్రీజ్ చేశారు. లీగల్ ప్రొసీడింగ్స్ పూర్తి చేసి నగదును రమేశ్ ఖాతాల్లో జమ చేశారు. సైబర్ నేరగాళ్లు చేతిలో మోసపోతే సకాలంలో 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

అస్వస్థతతో వలస కూలీ మృతి

మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు

డోర్నకల్ ,మార్చి 27 : అస్వస్థతకు గురై వలస కూలీ మృతి చెందిన ఘటన డోర్నకల్ రైల్వేస్టేషన్‌లో గురువారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. ఆదిలాబాద్ జిల్లా దుబ్బగూడేనికి చెందిన మాదై సూపారీ(45) కూలీ పనులు కోసం డోర్నకల్‌కు వచ్చాడు. గురువారం రైలు దిగి బుకింగ్ కౌంటర్ వద్ద అస్వస్థతతో ఒక్కసారిగా కింద పడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి వెంట భార్య భీమ్ బాయ్, పదిహేను నెలల కుమారుడు ఉన్నాడు. స్థానికుల సహకారంతో మృతుదేహాన్ని స్వగామానికి తీసుకెళ్లారు.

యువవికాసానికి సర్వర్ డౌన్ సమస్య

- మీసేవ సాంకేతిక లోపంతో ధ్రువీకరణ పత్రాలు ఆలస్యం
- గడువు దగ్గర పడుతుండడంతో దరఖాస్తుదారుల్లో ఆందోళన

బయ్యారం, మార్చి 27 : మీసేవ పోర్టల్‌లో సర్వర్ సమస్య తలెత్తడంతో యువవికాసం దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇటీవల యువ వికాసం పథకానికి దరఖాస్తులు ఆహ్వానించింది. దరఖాస్తుతో పాటు కుల, ఆదాయ, ఇంటి చిరునామాకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు జత పరచాలని నిబంధన విధించడంతో ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకునే వారు మీ సేవ కేంద్రాలకు పరుగులు తీస్తున్నారు. అయితే, కొన్ని రోజులుగా మీసేవ పోర్టల్ సర్వర్ డౌన్ సమస్య తలెత్తడంతో ధ్రువీకరణ పత్రాల మంజూరులో ఆలస్యం జరుగుతోంది. పోర్టర్ సరిగ్గా ఓపెన్ కాకపోవడం, వివరాలు పొందుపరుస్తున్నా అప్‌లోడ్ కాకపోవడం తదితర సమస్యలు తలెత్తుతున్నాయి. ఒక్కో మండలంలో రోజుకు వందల సంఖ్యలో మీ సేవలో వివిధ రకాల పత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటే సర్వర్ డౌన్ కారణంగా కొద్ది మందికే మంజూరవుతున్నాయి. మండలానికి 1200 వరకు ధ్రువీకరణ పత్రాల మంజూరు పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తుంది. రాజీవ్ యువ వికాసం దరఖాస్తు కోసం ఏప్రిల్ 5 వరకు మాత్రమే గడువు ఉండగా సమయం దగ్గర పడుతుండడంతో యువత ఆందోళన చెందుతున్నారు. తమ ధ్రువీకరణ పత్రాల ఎప్పుడు వస్తాయంటూ తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే, సర్వర్ డౌన్ కారణంగా పత్రాలు మంజూరు సరిగ్గా కాగా, వచ్చిన వారికి సమాధానం చెప్పలేక రెవెన్యూ సిబ్బంది సైతం ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం హడావుడిగా దరఖాస్తులు స్వీకరించడం, కొద్ది రోజులు మాత్రమే దరఖాస్తు గడువు ఇవ్వడంతో యువత ప్రభుత్వ తీరుపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. దరఖాస్తు గడువును పెంచాలని కోరుతున్నారు.

అర్హులైన రైతులకు పట్టాలు ఇస్తాం : జేసీ

కేసముద్రం, మార్చి 27 : అర్హులైన రైతులందరికీ పట్టా పాస్‌పుస్తకాలు అందిస్తామని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జేసీ వీరబ్రహ్మచారి అన్నారు. మండలంలోని నారాయణపురంలో జరుగుతున్న భూ సర్వేను ఆయన గురువారం పరిశీలించి మాట్లాడారు. రైతులకు నష్టం జరుగకుండా రెవెన్యూ అధికారులు ఎంజామెంట్ సర్వే జాగ్రత్తగా జరిపించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో కృష్ణవేణి, తహసీల్దార్ దామోదర్, రెవెన్యూ సిబ్బంది, మాజీ ఎంపీటీసీ దరావత్ రవినాయక్, మాజీ సర్పంచ్ లక్ష్మీపతి పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే రెమ్యూనరేషన్ ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 27 : బీసీ కుల గణనలో భాగంగా ఇంటింటి సర్వే చేసిన టీచర్లు, సూపర్ వైజర్లకు వెంటనే రెమ్యూనరేషన్ విడుదల చేయాలని టీఎస్ పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సంకా బద్రినారాయణ కోరారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్ కార్యాలయంలో సూపరింటెండెంట్ ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం బద్రినారాయణ మాట్లాడుతూ గతేడాది ప్రభుత్వం నిర్వహించిన బీసీ కుల గణనలో టీచర్లు 15 రోజులు పాటు ఇంటింటి సర్వే చేశారన్నారు. ఇప్పటి వరకు దానికి సంబంధించిన రెమ్యూనరేషన్ ప్రభుత్వం విడుదల చేయలేదన్నారు. ఉపాధ్యాయులు సెలవులలో సైతం సర్వే చేశారని వారికి సీసీఎల్‌ను కూడా ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో మిర్యాల సతీశ్‌రెడ్డి, రాంజీ నాయక్, బాబు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న న్యాయవాదులు

తొర్రూరులో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు ఏర్పాటు చేయాలి

తొర్రూరు మార్చి 27 : తొర్రూరులో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టును ఏర్పాటు చేయాలని బార్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు స్థానిక జూనియర్ సివిల్ జడ్జి మట్ట సరిత సమక్షంలో కోర్టును సందర్శించిన ప్రిన్సిపల్ జిల్లా జడ్జికి వినతిపత్రం అందజేశారు. కోర్టు ఏర్పాటుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురం, ట్రెజరర్ తోనుకునూరి సైదులు, న్యాయవాదులు మైలపాక అశోక్, గంపల ప్రవీణ్, కుమార్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు మేకల పంపిణీ

మరిపెడ, మార్చి 27 : వరద బాధిత కుటుంబాలకు గురువారం మేకలు పంపిణీ చేశారు. వెల్స్ ఫార్గో, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థల సహకారంతో సీతారాం తండాలో 18 కుటుంబాలు, ఉలేపల్లిలో 18, బాల్ని ధర్మారంలో 12 కుటుంబాలకు మూడు చొప్పున మొత్తం 144 మేకలను అందజేసినట్లు తహసీల్దార్ తెలిపారు. సంస్థ సీనియర్ మేనేజర్ మెరుగు భరత్, సభ్యులు కందూరి రాములు, ప్రశాంత్, పోలెపల్లి రమేశ్, సూర్యప్రకాశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

కారు ఢీకొని రైతుకు తీవ్రగాయాలు

కురవి, మార్చి 27 : పొలం వద్దకు నడుచుకుంటూ వెళుతున్న ఓ రైతును కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలైన ఘటన మండలంలో చోటుచేసుకుంది. బాధితుడి సోదరుడు ఉపేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బలపాల గ్రామానికి చెందిన రైతు పొన్నం నాగేశ్వరరావు బుధవారం తన పొలం వద్దకు రోడ్డు పక్కనుంచి నడుచుకుంటూ వెళుతున్నాడు. ఈ క్రమంలో గొల్లచర్ల నుంచి మహబూబాబాద్‌కు అతి వేగంగా వస్తున్న కారు అతడని ఎదురుగా వచ్చి ఢీకొట్టి, ఆపకుడా వెళ్లిపోయింది. తీవ్రగాయాలైన బాధితుడిని స్థానికులు జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అతనిని హైదరాబాద్ యశోద దవాఖానకు తీసుకెళ్లారు. ఈ ఘటనపై గురువారం కురవి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడి సోదరుడు తెలిపారు.

దంతాలపల్లిలో మరొకరికి..

దంతాలపల్లి : రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. నర్సంహులపేటకు చెందిన దూలం నరేశ్ ద్విచక్రవాహనపై దంతాలపల్లికి వచ్చి తిరిగి వెళ్తుండగా మండల కేంద్రంలోని ఎయిర్‌టెల్ టవర్ వద్ద ప్రమాదశాత్తు కిందడ్డాడు. దీంతో అతడికి గాయాలు కాగా స్థానికులు దవాఖానకు తరలించారు.

విద్యుత్‌తో చేపల వేట ప్రమాదకరం

నర్సింహులపేట/కురవి(సీరోలు), మార్చి 27 : విద్యుత్‌తో చేపలు వేట ప్రమాదకరమని ట్రాన్స్‌కో ఎస్ఈ నరేశ్ సూచించారు. గురువారం మండలంలోని కొమ్ములవంచ, రామన్నగూడెం గ్రామాల్లో ఇటీవల విద్యుత్‌తో చేపలు పడుతూ మత్స్యకారుడు దుండి ఉప్పలయ్య (38), పార్నంది మోహన్ (33)మృతి చెందగా బాధిత కుటుంబాలను గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఎస్ఈ నరేశ్ మాట్లాడుతూ చేపల వేటకు వెళ్లినప్పుడు విద్యుత్ వైర్ల వాడకం ప్రమాదకరమన్నారు. విద్యుత్‌తో జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో డీఈ మధుసూదన్, ఏఈ పాండు, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే, సీరోలు మండలం తునికి చెట్టు తండాలో కరెంటుతో చేపల వేటకు వెళ్లి ఇటీవల మృతిచెందిన వారి కుటుంబాన్ని విద్యుత్ శాఖ డీఇ విజయ్ పరామర్శించారు. తండాల్లో ప్రతి ఇంటికి తిరిగి ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏడీఈ రమేశ్, ఏఈ సునీల్ పాల్గొన్నారు.

స్నేహితురాలి కుటుంబానికి ఆర్థికసాయం

చిన్నగూడూరు, మార్చి 27 : మండలంలోని విస్సంపల్లికి చెందిన వనపర్తి నాగమణి అనారోగ్యంతో ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి 1995-96 టెన్త్ బ్యాచ్(నాగమణి క్లాస్‌మేట్స్) స్నేహితులు గురువారం రూ.32,500 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో గాడిపెల్లి కృష్ణ, విజయ్‌కుమార్, నగేశ్, సురేశ్, జగదీశ్, రవీందర్, శివయ్య, రామచంద్రు, సంపత్, యాకన్న, పిల్లి వీరన్న, శ్రీను, ఇస్మాయిల్, స్వరూప, సునీత, సరోజన పాల్గొన్నారు.

క్రైస్తవులపై దాడులను అరికట్టాలి

తొర్రూరు, మార్చి 27 : దేశంలో పాస్టర్లపై జరుగుతున్న దాడులను వెంటనే అరికట్టాలని తొర్రూరు డివిజన్ పాస్టర్లు కోరారు. గురువారం తొర్రూరులోని బిలీవర్స్ చర్చిలో ప్రార్థన ముగిసిన అనంతరం హైదరాబాద్‌కు చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతికి సంతాపం తెలిపి, శాంతియుత నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా రెవరెండ్ నిరీక్షణ రావు, పాస్టర్ బీ కృష్ణమోహన్, పాస్టర్ జాన్సన్, పాస్టర్ అబ్రహం, నెల్లికుదురు మండల పాస్టర్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రవీణ్ మృతిపై ప్రభుత్వాలు తక్షణమే స్పందించి, తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

ఎత్తేసిన టెంట్లు.. షురువైన ఇసుక ట్రాక్టర్లు

నర్సింహులపేట, మార్చి 27 : ఇటీవల అక్రమ ఇసుక ట్రాక్టర్లను అడ్డుకునేందుకు జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. వాగుల్లో నుంచి ఇసుక రవాణ చేయకుండా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి రాత్రి పగలు కాపలా కాశారు. నెల రోజులు పాటు అక్రమ ఇసుక రవాణకు చెక్‌పెట్టారు. ఏమైందో ఏమో గురువారం నుంచి చెక్‌పోస్టులు ఎత్తివేయడంతో మళ్లీ ఇసుక దళారులు వాగులను తోడేస్తున్నారు. అధికారం ఉన్న పెద్ద నాయకులే చెక్‌పోస్టులు ఎత్తివేసేలా జిల్లా అధికారులపై ఒత్తిడి తెచ్చారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో బుధవారం రాత్రి నుంచే మండలంలోని కౌలస్యదేవిపల్లి, రామన్నగూడెం శివారు ఆకేరువాగుల నుంచి ఇసుక రవాణా జోరుగా కొనసాగుతోంది. ఇప్పటికే వాగుల్లో నీళ్లు లేక పంటలు ఎండిపోతుంటే ఇదే అదనుగా నాయకులు ఇసుకను బుక్కెస్తున్నారే విమర్శలు ఉన్నాయి. ఇదంత తెలిసినా సంబంధిత అధికారులు తమకు సంబధం లేదని చెప్పడం కొసమెరుపు. ఇటీవల అధికార పార్టీ నియోజవర్గ నాయకుడు అధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి ఇసుక అక్రమ రవాణకు తెరలేపారని, కార్యకర్తలకు ఆదాయం సమకూర్చేందుకు ఇసుక ట్రాక్టర్లను ఆపవద్దని అదేశాలు జారీ చేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఇసుక అక్రమ రవాణా ఇలానే కొనసాగితే వాగులో చుక్కనీరు దొరకక సాగు కష్టమవుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అంగన్‌వాడీలో మురిగిన కోడిగుడ్లు

మురిగిన కోడిగుడ్లు

డోర్నకల్, మార్చి 27 : తోడేళ్లగూడెం అంగన్ వాడీ కేంద్రం-4 లో మురిగిన కోడిగుడ్లు ఇచ్చారని ఓ చిన్నారి తండ్రి గురువారం కేంద్రం వద్ద ఆందోళన చేశాడు. బాధితుడు పూలదాసు మహేశ్ కథనం ప్రకారం.. అంగన్ వాడీ కేంద్రంలో తన కుమారుడు జశ్వంత్ కుమార్‌కు ఈ నెల 19న కోడిగుడ్లు ఇచ్చినట్లు తెలిపారు. ఈ నెల 25న ఇంటి వద్ద ఆ గుడ్లు ఉడికించి, పొట్టు తీయగా మురిగిపోయి ఉన్నాయన్నారు. ఈ మేరకు గురువారం అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లి టీచర్ సలీమాను ప్రశ్నించగా తనకు సంబంధం లేదని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిందని ఆరోపించారు. మురిగిన కోడిగుడ్లపై అంగన్‌వాడీ సూపరు వైజర్లు, సీడీపీవో సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కాగా, అంగన్ వాడీ కేంద్రం -4ను సీడీపీవో లక్ష్మి పరిశీలించి, మురిగిన కోడిగుడ్లపై విచారణ చేపట్టారు.

మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు

మహబూబాబాద్ రూరల్, మార్చి 27 : వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవులు ప్రకటించినట్లు మార్కెట్ చైర్మన్ ఇస్లావత్ సుధాకర్, సెక్రటరీ షంషీర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్కెట్ యార్డ్‌లో బస్తాలను పెట్టడానికి ఖాళీ స్థలం లేదని, కాంటాలు సైతం ఆలస్యమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ నెల 29న శనివారం అమావాస్య సెలవు, 30న ఆదివారం, ఉగాది పండుగ, 31న రంజాన్ పండుగ, ఏప్రిల్ 1న రంజాన్ తదుపరి రోజు సెలవు ఇచ్చినట్లు పేర్కొన్నారు. తిరిగి ఏప్రిల్ 2న మార్కెట్ పునః